నమస్తే తెలంగాణ
నిజామాబాద్, గురువారం 29 మే 2025
THURSDAY, MAY 29, 2025

## జాతీయస్థాయి పోటీలకు జిల్లా క్రీడాకారులు


సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారులు

కంఠేశ్వర్, మే 28: చండీఘర్‌లో ఈనెల 29 నుంచి జూన్ 2 వరకు నిర్వహించనున్న 43వ జాతీయ జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలకు జిల్లాకు చెందిన క్రీడాకారులు ఎంపికైనట్లు టున్నట్లు సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వి.ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మార్కంటి గంగామోహన్ బుధవారం తెలిపారు. బాలుర విభాగంలో ఎం.నిఖిల్ చంద్ర (జక్రాన్‌పల్లి) సీహెచ్.అరవింద్ (బడాభీమ్‌గల్), ఎల్.లక్ష్యేందర కుమార్ (చౌట్‌పల్లి), బి.చందు(బోధన్), బాలికల విభాగంలో బి.నిశిత (వెస్లీనగర్ తండా), డి.లిఖిత(జైతాపూర్), ఎస్.సౌజన్య(ఆర్మూర్) ఎం.గంగోత్రి(ధర్పల్లి) రాష్ట్ర జట్టు తరపున పాల్గొంటారని వారు పేర్కొన్నారు. రాష్ట్ర జట్టుకు కోచ్‌గా ఈ నరేశ్ వ్యవహరిస్తున్నారన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ

జక్రాన్‌పల్లి, మే 28: అర్గుల్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మాజీ సర్పంచ్ గొర్త రాజేందర్ బుధవారం భూమిపూజ చేసి ప్రారంభించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారు పనులను ప్రారంభించి త్వరగా పూర్తి చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు సందీప్, మాజీ సర్పంచులు పద్మ రాజేందర్, మండల పంచాయతీ అధికారి యూసుఫ్ ఖాన్, పంచాయతీ కార్యదర్శి హరీశ్, కాంగ్రెస్ నాయకులు రమేశ్, నర్సారెడ్డి పాల్గొన్నారు.

**ఇండ్ల నిర్మాణాల తనిఖీ**

ధర్పల్లి, మే 28: మండలంలోని ప్రాజెక్టు రామడుగు గ్రామంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ఇన్‌చార్జి ఎంపీడీవో, ఎంపీవో రాజేశ్ బుధవారం తనిఖీ చేశారు. ఇండ్ల పనులతోపాటు నూతనంగా లబ్ధిదారుల స్థలాలను పరిశీలించి మార్కవుట్లు ఇచ్చినట్లు తెలిపారు. సమస్యలుంటే తమ దృష్టికి తేవాలని ఇన్‌చార్జి ఎంపీడీవో సూచించారు.

**ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలు అందజేత**


మోస్రా(చందూర్), మే 28: మోస్రా మండలంలోని గోవూర్ గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, జీపీ కార్యదర్శి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి రాజశేఖర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడిగా మోహన్‌నాయక్

సారంగాపూర్, మే 28: ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఇందల్వాయి మండలంలోని గుట్టకింది తండా తాజా మాజీ సర్పంచ్ రామావత్ మోహన్‌నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా మాక్లూర్ మండలంలోని మామిడిపల్లి తండాకు చెందిన కేతవత్ పీర్‌సింగ్‌నాయక్ నియమితులయ్యారు. బుధవారం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ సబావత్ రాములు నాయక్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు.

# 2న మంజూరు పత్రాలు అందించాలి

- వీసీలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క వెల్లడి
- రాజీవ్ యువ వికాసం పథకంపై కలెక్టర్లతో సమీక్ష


వీసీలో పాల్గొన్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, అదనపు కలెక్టర్ అంకిత్

కంఠేశ్వర్, మే 28: యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువవికాసం పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజు జూన్ 2న మంజూరు పత్రాలు అందజేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావుతో కలిసి ఆయన కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని కేటగిరీలకు కలుపుకొని రాజీవ్ యువవికాసం పథకానికి 16,23,764 దరఖాస్తులు వచ్చాయన్నారు. లబ్ధిదారులకు జూన్ 2నుంచి మంజూరు పత్రాలు అందజేలాసే చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. రూ.50 వేల నుంచి రూ.లక్షలోపు కేటగిరీల్లోని సుమారు 85 వేల మంది లబ్ధిదారులకు జూన్ 10 నుంచి 15 వరకు యూనిట్ల స్థాపన, నిర్వహణ, మార్కెటింగ్ తదితర అంశాలపై శిక్షణ ఉంటుందన్నారు. 16 నుంచి 20 వరకు సబ్సిడీ మొత్తాలను విడుదల చేస్తారని, 21 నుంచి 30 వరకు యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. జూలైలో రూ.లక్ష నుంచి రూ.రెండు లక్షల లోపు కేటగిరీకి చెందిన సుమారు లక్ష మందికి, ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్‌లో 2 నుంచి 4 లక్షలలోపు కేటగిరీకి చెందిన 3 లక్షలపై చిలుకు మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాజీవ్ యువవికాసం పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, దరఖాస్తు దారులు ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, అదనపు కలెక్టర్ అంకిత్, లీడ్ బ్యాంకు మేనేజర్ అశోక్ చౌహాన్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేశ్, జిల్లా గిరిజన సంక్షేమాధికారి నాగూరావు, బీసీ సంక్షేమ శాఖ సహాయాధికారి నర్సయ్య పాల్గొన్నారు.

**రాజీవ్ యువశక్తి లబ్ధిదారుల ఎంపికపై కసరత్తు**

ధర్పల్లి, మే 28: రాజీవ్ యువశక్తి లబ్ధిదారుల ఎంపికపై ప్రభుత్వ ఆదేశాలు, నిబంధనల మేరకు కసరత్తులు చేపట్టినట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో, ఎంపీవో రాజేశ్ తెలిపారు. పెద్ద ఎత్తున దరఖాస్తులు రాగా మండలంలో సుమారు 300 మంది వరకు లబ్ధిదారుల ఎంపిక మొదటి విడుతలో చేపట్టనున్నట్లు తెలిపారు. దరఖాస్తుదారుల సిబిల్ స్కోర్ వివరాలను బ్యాంకుల నుంచి తెప్పించుకుని పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు లబ్ధిదారులను ఎంపిక చేస్తానమని తెలిపారు.

## సర్టిఫికెట్ల జారీలో జాప్యం వద్దు


తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

కోటగిరి మే 28: విద్యార్థులకు కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాల జారీలో తహసీల్ కార్యాలయంలో జాప్యం చేయకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి విఠల్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం తహసీల్ కార్యాలయం ఎదుట పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. విద్యార్థులకు సరిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకొని వారం రోజులు గడిచినా ఇవ్వడం లేదని అన్నారు. విద్యార్థుల సమస్యలు, ప్రజల సమస్యలపై మాజీ ప్రజాప్రతినిధులు స్పందించాలని అన్నారు. రెవెన్యూ అధికారులు పేదలకు రేషన్ కార్డులు ఇచ్చి మూడు నెలల రేషన్ బియ్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు నల్లా గంగాధర్, రాజు, గుడాల రాములు, గజేందర్, వీరేశం,దత్తు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రభుత్వ దవాఖాన ప్రారంభించాలి


తహసీల్దార్ సాయిలుకు వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

వర్ని, మే 28: మండల కేంద్రంలో నిర్మిస్తున్న 50 పడకల ప్రభుత్వ దవాఖాన పనులను త్వరగా పూర్తి చేసి ప్రారంభించాలని సీపీఎం ఏరియా కార్యదర్శి నన్నే సాబ్ బుధవారం తహసీల్దార్ సాయిలుకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. వానకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశముందని, దవాఖానను త్వరగా అందుబాటులోకి తేవాలని కోరారు. పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమించేలా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నెల్లూరి లక్ష్మణ్, ఎర్ర సాయిబాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు


వైద్య శిబిరానికి హాజరైన వైద్యులు, అధికారులు

ఖలీల్‌వాడి, మే 28: ఇండియన్ మెడికల్ అసోసియేషన్, మున్సిపల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు మెగా వైద్య శిబిరాన్ని బుధవారం నగరంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో ప్రారంభించారు. రెండు రోజుల పాటు నిర్వహించనున్న వైద్య శిబిరం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు కొనసాగుతుందని మున్సిపల్ కమిషనర్ దిలీప్ తెలిపారు. పలువురు కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశామన్నారు. కార్యక్రమంలో ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు, సలహాదారులు, వైద్యులు పాల్గొన్నారు.

## డిగ్రీ పరీక్షలు ప్రశాంతం

డిచ్‌పల్లి , మే 28: తెలంగాణ వర్సిటీ పరిధిలోని డిగ్రీ రెగ్యులర్ బ్యాక్‌లాగ్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా జరిగాయని అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య చంద్రశేఖర్ తెలిపారు. ఉమ్మడి జిల్లా పరిధిలో 32 పరీక్ష కేంద్రాల్లో 8272 మంది అభ్యర్థులకు 7544 మంది హాజరు కాగా 728 మంది గైర్హాజరయ్యారు. ఉదయం నిర్వహించిన 6వ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షకు 4766 మందికి గాను 4401 మంది హాజరయ్యారు. 365 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం మొదటి సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలకు 3506 మందికి గాను 3143 మంది హాజరయ్యారు.

## మహాసభలను జయప్రదం చేయండి

ఖలీల్‌వాడి, మే 28: జూన్ 1న జిల్లా కేంద్రంలోని కోటగల్లీ ఎన్‌ఆర్ భవన్‌లో నిర్వహించనున్న ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆసంఘం నాయకులు కోరారు. ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శ్రామికభవన్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. టీయూసీఐ జిల్లా మహాసభలకు ముఖ్య వక్తులుగా ఆసంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు హాజరవుతారని తెలిపారు. సమావేశంలో నాయకులు ఎం.సుధాకర్, వెంకన్న, రాజేశ్వర్, మల్లేశ్, కిరణ్ పాల్గొన్నారు.

# వీరసావర్కర్‌కు ఘన నివాళి

డిచ్‌పల్లి/వినాయక్‌నగర్, మే28: ఏబీవీపీ తెలంగాణ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధుడు వీర సావర్కర్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఏబీవీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ అలివేటి రాజు హాజరై మాట్లాడారు. స్వాతంత్ర్యం కోసం పోరాటాలు చేసి దేశం కోసం జీవితాన్ని అర్పించిన గొప్ప వీరుడు వీరసావర్కర్ అని కొనియాడారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని అన్నారు. ఆయన జీవిత చరిత్రను విద్యార్థులకు తెలియజేస్తూ స్వాతంత్ర్య పోరాట వీరాయోధునికి నివాళులర్పించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యక్షుడు సాయి, యూనివర్సిటీ నాయకులు నవీన్, అనిల్, అజయ్, శ్రీకాంత్, వినోద్, విద్యార్థులు పాల్గొన్నారు. వినాయక దామోదర్ వీర సావర్కర్ జయంతిని నిజామాబాద్ జిల్లా కోర్టు ఆవరణలోని అసోసియేషన్ హాల్‌లో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షుడు జగన్ మోహన్ తదితరులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు రాజ్ కుమార్ సుబేదార్, శ్రీకాంత్, శశిధర్ రెడ్డి, ఉదయ్‌కృష్ణ, జయప్రకాశ్, మధుసూదన్ గౌడ్, వెంకటేశ్, అన్వేశ్, అశోక్, ప్రకాశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


టీయూలో స్వాతంత్ర్య వీర సావర్కర్‌కు నివాళుర్పిస్తున్న నాయకులు, విద్యార్థులు


బోధన్ శివారులోని కమ్మ సంఘం భవనం ప్రాంగణంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న నిర్వాహకులు

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి

బోధన్/ ఖలీల్‌వాడి/కోటగిరి/ధర్పల్లి/వర్ని, మే 28:ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం ఎన్టీఆర్ జయంతిని జిల్లా వ్యాప్తంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. కోటగిరిలో ఎన్టీఆర్ విగ్రహానికి బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్‌ఎఫ్‌ఎస్ స్కూల్‌లో అన్నదానం చేశారు. బోధన్ శివారులోని కమ్మ సంఘం భవన ప్రాంగణంలో ఎన్టీఆర్ జయంతిని నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదాతలకు నిర్వాహకులు సర్టిఫికెట్లను అందించారు. డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం(బి)లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వర్ని మండల కేంద్రంలో టీడీపీ నాయకులు, కమ్మసంఘం నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## డాక్టర్లు సమయపాలన పాటించాలి


కమ్మర్‌పల్లి పీహెచ్‌సీలో వైద్యులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో రాజశ్రీ

మోర్తాడ్, మే 28 : పీహెచ్‌సీలో డాక్టర్లు, సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని డీఎంహెచ్‌వో రాజశ్రీ అన్నారు. కమ్మర్‌పల్లి పీహెచ్‌సీని ఆమె బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులకు ప్రతి నెలా కాన్పు జరిగేలోపు ఎనిమిది సార్లు డాక్టర్ ఆధ్వర్యంలో చెకప్ జరిగేలా చూడాలని ఆదేశించారు. దవాఖాన ఆవరణ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. పిల్లల వ్యాక్సినేషన్‌కు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట మండల వైద్యాధికారి నరసింహస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

## దోమల నివారణ మందులు వాడాలి


దోమల నివారణకు ఏసీటీ స్ప్రే చేస్తున్న వాటిని పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

ఆర్మూర్‌టౌన్, మే 28 : ఆర్మూర్ పట్టణంలోని యూపీహెచ్‌సీ పరిధిలోని పలు గవర్నమెంట్ హాస్టళ్లలో దోమల నివారణకు ఏసీటీ స్ప్రే చేయిస్తున్నట్లు డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ రమేశ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం దృష్ట్యా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

## సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి


మాక్లూర్ పీహెచ్‌సీని తనిఖీ చేస్తున్న డిప్యూటీ డీఎం అండ్‌హెచ్‌వో

మాక్లూర్, మే 28 : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీఎంఅ ండ్ హెచ్‌వో తుకారాం రాథోడ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దవాఖానలోని అవుట్ పేషెంట్లు, ఇన్‌పేషెంట్లతో నేరుగా మాట్లాడారు. వైద్యులు, సిబ్బది రిజిస్టర్లలను పరిశీలించారు. అందుబాటులో ఉన్న మందుల గురించి తెలుసుకున్నారు. దవాఖాన ఆవరణలో మొక్కలు నాటారు. ఆయన వెంట వైద్యులు ఉన్నారు.

## ధాన్యం పరిశీలించిన అదనపు కలెక్టర్


గోవింద్‌పేట్ సొసైటీ కార్యాలయ ఆవరణలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్

ఆర్మూర్‌టౌన్, మే 28 : ఆర్మూర్ మండలంలోని గోవింద్‌పేట్ గ్రామంలో సొసైటీ కార్యాలయ ఆవరణలో ఉన్న వరిధాన్యాన్ని అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వరి నిల్వ ఉన్న వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు.

# అనుమతుల పేరుతో అక్రమ రవాణా చేస్తే చర్యలు


బాగేపల్లిలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

రెంజల్, మే 28 : ప్రభుత్వం నిర్మించే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల అనుమతి పేరుతో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని, ఈ విషయంలో పోలీసులు అక్రమ రవాణాను అరికట్టాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని బాగేపల్లి, కూనేపల్లి గ్రామాల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఆయన అందజేసి మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో నిరుపేద కుటుంబాలకు ప్రాధాన్యం కల్పిస్తున్నామన్నారు. లబ్ధిదారులు నిర్మించే ఇండ్లకు ఇసుక కొరత, బిల్లులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్‌జాదవ్, తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, మాజీ ఎంపీపీ మోబిన్‌ఖాన్, మాజీ జడ్పీటీసీ నాగభూషణం రెడ్డి, ధనుంజయ, సాయిరెడ్డి, సాయిబాబాగౌడ్, సురేందర్‌గౌడ్, లింగం, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

**ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ**

మోర్తాడ్, మే 28 : మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ఎంపీడీవో తిరుమల బుధవారం భూమిపూజ చేశారు. కమ్మర్‌పల్లి మండలం హసాకొత్తూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు భూమి పూజ చేశారు. కార్యక్రమాల్లో కార్యదర్శి మహిపాల్, నాయకులు అజార్, రేవతి గంగాధర్, పడిగెల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

**చేంగల్ గ్రామంలో..**

భీమ్‌గల్, మే 28: మండలంలోని చేంగల్ గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్లకు స్థానిక ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడి వారికి మంజూరు పత్రాలు అందజేశారు. ఇంటి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో హౌసింగ్ సిబ్బంది, జీపీ సెక్రటరీ, నాయకులు పాల్గొన్నారు.

**రాజీవ్‌నగర్ తండాలో..**

బోధన్ రూరల్, మే 28 : మండలంలోని రాజీవ్ నగర్ తండాలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏఎంసీ డైరెక్టర్ రవిదాస్‌నాయక్ భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఇండ్లు మంజూరైన వారు నిర్మాణ పనులు ప్రారంభించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు రవి, శంకర్, విఠల్, రాములు, విఠల్, గ్రామ కార్యదర్శి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ


కమ్మర్‌పల్లిలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఏఎంసీ చైర్మన్

ఎడపల్లి, మే 28 : ఎడపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండలానికి చెందిన వివిధ గ్రామాల లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మండల నాయకులతో కలిసి ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి బుధవారం అందజేశారు. వివిధ గ్రామాలకు చెందిన 68 మంది లబ్ధిదారులకు రూ.68 లక్షల 78వేల 888 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు పులి శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ పోల మల్కారెడ్డి, నాయుడు శంకర్, ఎల్లయ్య యాదవ్, ఈరెటి లింగం, బంజ కామప్ప పాల్గొన్నారు.

**సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ**

బోధన్ రూరల్, మే 28 : సాలూరా మండల కేంద్రానికి చెందిన పలువురికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను బోధన్ ఏఎంసీ చైర్మన్ చీల శంకర్ బుధవారం బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లే రమేశ్, అల్లే జనార్దన్, నరేందర్‌రెడ్డి, మందర్న రవి తదితరులు పాల్గొన్నారు.

**ఆర్మూర్ పట్టణంలో..**

ఆర్మూర్‌టౌన్, మే 28 : పట్టణంలోని 5వ వార్డులో జ్యోతి అనే మహిళ అనారోగ్యంతో సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా ఆమె కుటుంబానికి రూ.42 వేల చెక్కును నాయకులు బుధవారం అందజేశారు.

**కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో ..**

మోర్తాడ్, మే 28 : కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో లావుడ్యశాంతకు రూ.44వేలు, హీనబేగానికి రూ.21 వేల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంకెట రవి బుధవారం అందజేశారు. హసాకొత్తూర్ గ్రామంలో పడిగెల సంజీవ్‌కు రూ.50వేలు, వాల్గోట్ శశివర్ధన్‌కు రూ.17 వేలు, కటికె నర్సుబాయికి రూ.20వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను నాయకులు పడిగెల ప్రవీణ్, రేవతి గంగాధర్ పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో పాషా, శేఖర్, రంజిత్, రాజేంద్రప్రసాద్, కిషన్, లింగారెడ్డి, శ్రీనివాస్, శ్రీకాంత్, బద్దం రవి తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ద్వారా తండ్రీకూతురి సమస్య పరిష్కారం

శక్కర్‌నగర్, మే 28: బోధన్ పట్టణంలోని కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ద్వారా బుధవారం తండ్రీ కూతురి సమస్యను కౌన్సెలింగ్ నిర్వహించి పరిష్కరించారు. బోధన్‌లోని హరిజనవాడకు చెందిన పరమేశ్ భార్య అతడి కుటుంబంతో లేని కారణంగా అతని కుమార్తె వైష్ణవి నిజామాబాద్‌లోని బాలసదన్‌లో ఉంటున్నది. సదరు బాలిక విషయంలో తండ్రి పట్టించుకోకపోవడంతో ఆమె బోధన్‌లోని కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ప్రతినిధులను ఆశ్రయించింది. తనతండ్రి తనగురించి పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేసింది. దీంతో సెంటర్ ప్రతినిధులు టి. పద్మాసింగ్, రమణారెడ్డి బాలిక తండ్రి పరమేశ్ ను పిలిపించి కుమార్తె సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆయన చేస్తున్న ఉద్యోగం ద్వారా వచ్చిన వేతనంలో సగంతో పాటు, ఎకరం పొలంలో సగ భాగం కుమార్తెకు ఇచ్చేందుకు పరమేశ్ ఒప్పుకోగా, ఈ విషయాన్ని మీడియేషన్ సెంటర్ ప్రతినిధులు లిఖిత పూర్వకంగా రాయించారు. ఈ ప్రతిని బోధన్ న్యాయస్థానం అదనపు న్యాయమూర్తి టి. శ్రీనివాస్ చేతుల మీదు గా అవార్డును వైష్ణవికి అందజేశారు.


న్యాయమూర్తి శ్రీనివాస్ చేతుల మీదుగా అవార్డు తీసుకుంటున్న వైష్ణవి

## వర్షానికి తెగిపడిన విద్యుత్ తీగలు


మాదాపూర్‌లో ఈదురు గాలులకు నేలకొరిగిన చెట్టును తొలగిస్తున్న విద్యుత్ సిబ్బంది

మాక్లూర్, మే 28 : మండలంలో మంగళవారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులకు చెట్లు విరిగి పడ్డాయి. విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. ఎక్కడ చూసినా పంట పొలాల్లో వర్షపు నీరు నిలిచింది. మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు 80.8 మి.మీ వర్షపాతం నమోదైనట్లు ఏఎస్‌వో భూపాల్ తెలిపారు. ఈదురు, గాలులకు మాదాపూర్‌లో చెట్టు విరిగి పడి రాక పోకలకు అంతరాయం కలిగింది. బుధవారం ఉదయం విద్యుత్ సిబ్బంది చెట్లను తొలగించి తెగిపడిన విద్యుత్ తీగలను సరిచేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

## వర్షాలతో నిలిచిన నీటి మళ్లింపు


భీమ్‌గల్ పట్టణంలోని 1వ వార్డులో నిలిచిన వర్షం నీటిని జేసీబీతో మళ్లిస్తున్న మున్సిపల్ సిబ్బంది

భీమ్‌గల్, మే 28 : పట్టణంలోని 1వ వార్డులో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్లపై కురిసిన నీటిని బుధవారం స్థానిక మున్సిపల్ సిబ్బంది జేసీబీతో మళ్లించారు. కాలనీలో కొన్ని ఏరియాల్లో డ్రైనేజీ వసతిలేక పెద్ద ఎత్తున వర్షం నీరు నిలవడంతో కాలనీవాసులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారులు వర్షం వెలియగానే జేసీబీతో నీటిని మళ్లించారు.

## ప్రతి రైతుకూ తప్పని సరిగా బిల్లు ఇవ్వాలి

మోర్తాడ్, మే 28 : విత్తనాల కొనుగోలుకు వచ్చే ప్రతి రైతుకూ తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని మండల వ్యవసాయాధికారి హరీశ్ కుమార్ అన్నారు. మోర్తాడ్‌లో బుధవారం విత్తన దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీలర్లకు పలు సూచనలు చేశారు. ప్యాకింగ్‌లేని సీడ్స్ ఎట్టి పరిస్థితుల్లో అమ్మకూడదని, ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్‌లో వివరాలు ఎంట్రీ చేయాలని, విత్తనాలకు సంబంధించిన స్టాక్‌బోర్డు, స్టాక్ వివరాలు ఉంచాలని సూచించారు.

## అర్హులకే 'రాజీవ్ యువ వికాసం'

భీమ్‌గల్, మే 28: మండలంలో రాజీవ్ యువ వికాసం పథకం కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని భీమ్‌గల్ ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం పథకంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.